యల్ డిస్ నెం: Spl /2024/E1. O/o జిల్లా ప్రజా పరిషత్ ,గుంటూరు.

తేది : /11/2024.

# సర్క్యులర్

**విషయం :-** జిల్లా పరిషత్ భవిష్యనిధి- జిల్లా ప్రజా పరిషత్,గుంటూరు–ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలో గల మండల విద్యాశాఖాధికారులు/జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు/ మండల పరిషత్ కార్యాలయంలు మరియు ఇంజనీరింగ్ కార్యాలయం పరిధిలో పనిచేయుచున్న ఉపాధ్యాయ మరియు ఇతర సిబ్బంది కు జిల్లా పరిషత్ భవిష్యనిధి ఋణం మంజూరు విషయంలో తగు సూచనలు జారీ చేయుట –గురించి .

**సూచిక :-**
1. ప్రభుత్వ ఉత్తర్వులు ఆర్ సి నెంబర్ : 447 , తేది : 28.11. 2013.
2. Z.P.P.F రూల్స్ .
3. శ్రీయుత జిల్లా ఆడిట్ అధికారి,O/o స్టేట్ ఆడిట్ ,గుంటూరు వారి ది 2022-23 వారి ఆడిట్ రిపోర్ట్ ననుసరించి .....

..................@@@..................

పై తెలిపిన సూచిక –(1) లోని ఉత్తర్వుల ప్రకారం , ఉమ్మడి గుంటూరు జిల్లా యాజమాన్య పరిధిలో గల మండల విద్యాశాఖాధికారులు,మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ భవిష్యనిధి తాత్కాలిక (R Loan) మరియు పాక్షిక ఉపసంహారణ(NRL)ఋణ మంజూరు చేయు అధికారం కల్గి ఉన్నారు.

పై తెల్పిన సూచిక –(3) వారి ది 2022-23 ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్ రిపోర్ట్ దాఖలా, సదరు జిల్లా పరిషత్ భవిష్యనిధి తాత్కాలిక (RL) మరియు పాక్షిక ఉపసంహారణ(NRL)ఋణ మంజూరు చేయు అధికారులు వారి పరిధిలో పనిచేయు ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ భవిష్యనిధి ఋణం మంజూరు చేయు అంశంలో,ZP.P.F రూల్స్ నిపరిశీలించకుండానే,సంభందిత ఋణంలనుమంజూరు చేయుచూ ప్రతిపాదనలు తదుపరి చర్యల కొరకు జిల్లా పరిషత్ కార్యాలయం,గుంటూరు కు పంపుచున్నారని గమనించడమైనది.

పై అంశాల దృష్ట్యా మరియు పై తెలిపిన సూచిక –(3)లోని ఆడిట్ రిపోర్ట్ ననుసరించి,సంభందిత జిల్లా పరిషత్ భవిష్యనిధి తాత్కాలిక (RL loan) మరియు పాక్షిక ఉపసంహారణ(NRL)ఋణ మంజూరు అంశంలో ఈ దిగువ తెల్పిన సూచనలు తప్పనిసరిగా పాటించవలసినదిగా కోరడమైనది.

1. భవిష్యనిధి ఖాతా తాత్కాలిక (RLoan) మరియు పాక్షిక ఉపసంహారణ(NRL)ఋణ మంజూరులో Z.P.P.Fనిభందలన- నుసరించి మాత్రమే మంజూరు చేసి, తదుపరి చర్యలకుగాను ప్రతిపాదనలు ఈ కార్యాలయంనకు పంపవలెనని తెలియజెయడమైనది.

A. ఉద్యోగి స్వీయ మరియు కుటుంబ సభ్యులు అనారోగ్యం కోసం ఖర్చు ZPPF రూల్ 15-C ప్రకారం 6 నెలల జీతం లేదా బ్యాలెన్స్‌లో సగం ఏది తక్కువైతే అది. ప్రత్యేక సందర్భాలలో బ్యాలెన్స్‌లో 3/4వ వంతు మంజూరుకు అవకాశం కలదు. **ప్రత్యేక సందర్భంలో 75% ఋణ మంజూరు చేయు విషయం లో ఋణ మంజూరు కు గల ప్రత్యేక కారణం ఏమిటి అన్న అంశం సంభందిత ఋణ మంజూరు అధికారి వారి ఉత్తర్వులలో తప్పనిసరిగా నమోదు చేయాలి .**

B. చందాదారుని స్వీయ, పిల్లల ప్రయాణ ఖర్చులతో సహా ఉన్నత విద్య కోసం మరియు విదేశీ విద్య ఖర్చుల నిమిత్తం ZPPF రూల్ 15-B ప్రకారం 3 నెలల చెల్లింపు లేదా GPF బ్యాలెన్స్‌లో సగం ఏది తక్కువైతే అది. ప్రత్యేక సందర్భాలలో 10 నెలల వరకు జీతం.

C. స్వీయ, కుమారుడు, కుమార్తె మరియు స్త్రీపై ఆధారపడిన వారి వివాహం మరియు నిశ్చితార్థం కోసం ఖర్చు నిమిత్తం ZPPF రూల్ -15 D ప్రకారం 6 నెలల జీతం లేదా బ్యాలెన్స్‌లో సగం ఏది తక్కువైతే అది. ప్రత్యేక సందర్భాలలో 10 నెలల వరకు జీతం.

PTO

D. చందా దారుని యొక్క గృహ నిర్మాణ ప్రయోజనం కోసం ఖర్చు. ZPPF రూల్ 15-E ననుసరించి , బ్యాలెన్స్‌లో 3/4వ వంతు వరకు లేదా అసలు ఖర్చు ఏది తక్కువైతే అది

E. చందా దారుని యొక్క ఇంటి స్థలాన్ని కొనుగోలు చేయడానికి ఖర్చు ZPPF రూల్ 15-F ననుసరించి , బ్యాలెన్స్‌లో 1/4వ వంతు లేదా సైట్ యొక్క వాస్తవ ధర ఏది తక్కువైతే అది.**U.C సమర్పించవలెను**

F. రూల్ 15-ఎఫ్ కింద విత్‌డ్రా చేయబడిన మొత్తం నుండి కొనుగోలు చేసిన స్థలంలో ఇంటి నిర్మాణానికి ఖర్చు ZPPF రూల్ ప్రకారం బ్యాలెన్స్‌లో 1/4వ వంతు లేదా సైట్ యొక్క వాస్తవ ధర ఏది తక్కువైతే అది. **కొనుగోలు అనంతరం U.C సమర్పించవలెను**

G. వ్యవసాయ భూమి లేదా వ్యాపార ప్రాంగణాన్ని పొందడం కోసం ZPPF రూల్ ప్రకారం బ్యాలెన్స్‌లో సగం వరకు లేదా 6 నెలల చెల్లింపు ఏది తక్కువైతే అది. ప్రత్యేక సందర్భాలలో బ్యాలెన్స్‌లో 3/4వ వంతు వరకు ఉంటుంది.

2 భవిష్యనిధి నిభంధనల ప్రకారం మాత్రమే మంజూరు చేయవలెనని తెలియజేయడమైనది. ఇంటి నిర్మాణం, కొనుగోలు ,తదితర అంశాలలో సంభందిత పత్రలు పరిశీలించి,నిభంధనల మేరకు మాత్రమే ఋణం మంజూరు ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా తెలియజేయడమైనది.

**3 భవిష్యనిధి ఋణ మంజూరు ఉత్తర్వులలో అన్ని కాలములను పూర్తి,చేసి పంపవలెను. అనగా ఆర్.సి నెంబర్ ,తేదీ,అధికారి పేరు,కార్యాలయం పేరు తదితర వివరములు తప్పని సరిగా ఉండు విధంగా చూడవలెను.**

**4 భవిష్యనిధి ఋణమంజూరు ఉత్తర్వులకు జతచేయు దరఖాస్తునందు,ఉద్యోగి యొక్క పుట్టిన తేది, సర్వీసు లో చేరిన తేది వద్ద సంభందిత ఋణమంజూరుఅధికారిసంతకం తప్పనిసరిగా ఉండవలెను. అలాగే సంభందిత ఋణ మంజూరు దరఖాస్తు నందు Form-40 లో Pass Order నందు మంజూరు నగదు వివరాలు రాయకూడదు మరియు ఋణమంజూరు అధికారి సంతకం అవసరం లేదనియు, సంభందిత PASS ORER ను జిల్లా పరిషత్ కార్యాలయంనకు సంభందించి అంశం అని తెలియజేయడమైనది.**

5 భవిష్యనిధి మినహాయింపు తాలుకు షెడ్యుల్స్ ను బిల్ టోకెన్ నెంబర్ మరియు తేది తో వెంటనే ఈ కార్యాలయం నకు అందునట్లు సంభందిత DDO లను కోరడమైనది. సదరు అంశంలో ఎటువంటి అలసత్వం నకు సంభందిత DDO లు భాద్యత వహించవలసి ఉండునని తెలియజేయడమైనది.

కావున పై తెల్పిన సూచనలకనుగుణంగా ప్రతిపాదనలను పంపవలసినదిగా కోరుతూ, అందుకు విరుద్ధంగా ఉన్న దరఖాస్తులను తిప్పి పంపబడునని తెలియజేయడమైనది.

**ఉప ముఖ్యకార్యనిర్వహణాధికారి**
**జిల్లా ప్రజా పరిషత్ ,గుంటూరు .**

**కాపీ నకలు :-**

ఉమ్మడి గుంటూరు జిల్లాయాజమాన్య పరిధిలో గల మండల విద్యాశాఖాధికారులు/జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు/ మండల పరిషత్ కార్యాలయంలు మరియు ఇంజనీరింగ్ కార్యాలయంల అధికారులకు తగు సమాచార నిమిత్తం .......